## క్లుప్తంగా

### నైపుణ్యాల అభివృద్ధే కీలకం



హన్మకొండ అర్బన్: విద్యార్థులు వారు ఎంచుకున్న కెరీర్‌లో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే నైపుణ్యాల అభివృద్ధే కీలకమని తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ) పింగిళి కళాశాల కో ఆర్డినేటర్ కవిత అన్నారు. నగరంలోని వడ్డెపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్)లో నమోదు చేసుకున్న కళాశాల విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్‌పై టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, పీడీ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

### బాధితులకు 'రాహుల్' భరోసా



రామన్నపేట: మణిపూర్‌లో జరిగిన అమానవీయ ఘటనలతో దేశ ప్రజలంతా మనోవేదన చెందారని, ఆ ప్రాంతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించి బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి కొండా సురేఖ గుర్తుచేశారు. 22వ డివిజన్‌లోని కెమిస్ట్రీ భవన్‌లో నేషనల్ క్రిస్టియన్స్ రైట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఈసంపల్లి అబ్రహంచారి ఆధ్వర్యంలో సంఘ కాపరుల సమావేశం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడుతూ అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ ఒకే దృష్టితో చూస్తోందని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రైస్తవుల సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జన్ను సుధాకర్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

### ప్రభుత్వాన్ని ఒప్పించండి



మడికొండ: కోర్టు తీర్పు రాగానే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని వరంగల్ జిల్లా పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు కోరారు. నగరానికి గురువారం వచ్చిన పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారెడ్డి అంజిరెడ్డిని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రావులకార్ వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రయ్య, వెంకటేష్ మాట్లాడుతూ కోర్టు తీర్పు త్వరగా వచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఆ దిశగా అడ్వకేట్ జనరల్‌ను కోరామని, న్యాయస్థానం తీర్పు వెలువరించగానే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అంజిరెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

### మాలలకు టికెట్ ఇవ్వకుంటే బుద్ధి చెబుతాం



నయీంనగర్: మాల కులస్తులకు టికెట్లు ఇవ్వకుండా రాజకీయంగా తమను అణిచివేస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ హెచ్చరించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన మాలలకు తెలంగాణలో గుర్తింపేదని ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ ఉన్నా 20 ఏళ్లుగా మాలలకు టికెట్ కేటాయించకుండా రాజకీయంగా ఉక్కుపాదంతో తొక్కుతున్నారని వాపోయారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మన్నె బాబురావు, పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, అధికార ప్రతినిధి నీరటి రాములు, గంపల శివ, నర్సింగరావు, బన్న సాంబయ్య, భవాని, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




నయీంనగర్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకోవాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి హనుమకొండ జిల్లా శాఖ సలహాదారు కొదుమూరి రమేష్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ఆర్యవైశ్యులకు డబుల్ బెడ్రూం ఇళ్లు, వైశ్య బంధు, కల్యాణ లక్ష్మి పథకాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, హరినాథ్, బజ్జూరి సురేంద్రనాథ్, రవి, శ్రీనివాస్, కేదారి, వీరయ్య, మధుకర్, రవీందర్, హరిప్రసాద్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్

వరంగల్ అర్బన్: శాసన సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోందని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఇంజినీర్లను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బల్దియా అభివృద్ధి పనులపై హనుమకొండ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ఏఈల వారీగా 'కుడా' చైర్మన్ సుందర్‌రాజ్, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి గురువారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ హనుమకొండ కలెక్టర్ నోడల్ అధికారిగా నాగేశ్వర్‌ను నియమించినట్లు చెప్పారు. గత పనులకు సంబంధించిన మినట్స్ సమాచారాన్ని ఆయనకు అందజేయాలని సూచించారు. అభివృద్ధి పనులను బాధ్యతతో, అంకితభావంతో పూర్తి చేయాలన్నారు. కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్ వచ్చే అవకాశం ఉన్నందున అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో నోడల్ అధికారి నాగేశ్వర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీపీ వెంకన్న, సీపీఓ అజిత్ రెడ్డి, ఆర్‌డీఓ రమేష్, ఈఈ రాజయ్య, కుడా ఈఈ భీమ్ రావు, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

**చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌కు సన్మానం**

హన్మకొండ అర్బన్: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ప్రకటించడంపై మున్నూరుకాపు సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయనను గురువారం కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి పేరుకారి శ్రీధర్, జిల్లా కార్యదర్శులు పూజారి సత్యనారాయణ, తోట నవీన్, ఏనుగుల రాంప్రసాద్, వినోద్, సతీష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి పెద్దపీట

హసన్‌పర్తి: ఆర్యవైశ్యుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు విడుదలైన రూ.ఐదు లక్షలకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులకు గురువారం అందించారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం హసన్‌పర్తి అధ్యక్షుడు చకిలం రాజేశ్వర్‌రావు, 66వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధితులు గౌరిశెట్టి కృష్ణమూర్తి, నాగమళ్ల సుధీర్, చకిలం చంద్రశేఖర్‌రావు, సంద్రు నాగేందర్, వెలగందుల భీష్మనాథం, కరంచంద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే రమేష్‌కు శుభాకాంక్షలు**

మడికొండ: మూడవసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యేను 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, నాయకులు గురువారం కలిసి అభినందనలు తెలిపారు.

# 'ఆశ'ల సమస్యల పరిష్కారంలో విఫలం



నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

హన్మకొండ అర్బన్: ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య విమర్శించారు. ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్లు గురువారం ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ ఆశలను శ్రమ దోపిడీకి గురి చేస్తూ ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడం లేదని వాపోయారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రూ.18 వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్పన, రాజేశ్వరి, నాయకులు శ్రీవాణి, రమ, ఎలీషా, సుమలత, లీల, సంధ్య, శోభ, సునంద, పద్మ, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వాలి




మాట్లాడుతున్న పుట్ట లక్ష్మణ్

హసన్‌పర్తి: బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్‌కు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని భీమారంలో గురువారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసన్న కుమార్, కార్యదర్శి బాషబోయి సంతోష్, నాయకులు చరణ్‌యాదవ్, తంగళ్లపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి పాటుపడాలి



రామన్నపేట: మాట్లాడుతున్న సంజీవ్ అగర్వాల్

రామన్నపేట: పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నాయకుల నుంచి ప్రతీఒక్కరు పాటుపడాలని ఉత్తరప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ బీజేపీ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. తూర్పు నియోజక వర్గంలోని 24, 25, 26, 27వ డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని మట్టెవాడలోని ఎస్ఎస్‌కే సేవా సమాజ్‌లో గురువారం నిర్వహించారు. నందకిశోర్, రత్నం సతీష్‌షా, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బాకం హరిశంకర్, వన్నాల వెంకటరమణ, కనుకుంట్ల రంజిత్, సుమన్ కత్రి, గడల కుమార్ పాల్గొన్నారు.

హన్మకొండ కల్చరల్: ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, ఈఓ వెంకటయ్య స్వాగతించారు.

ఖిలా వరంగల్: కాకతీయుల రాజధాని ఖిలా వరంగల్ కోటను బీజేపీ నేతలతో కలిసి బరేలి నియోజవర్గ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ గురువారం సందర్శించారు. ఆయనకు కాకతీయుల చరిత్ర, విశిష్టతను కోట గైడ్ రవియాదవ్ వివరించారు.

### 'చంద్రయాన్-3' సంబురాలు




వరంగల్: చంద్రయాన్ -3 విజయవంతం కావడంతో వరంగల్ ఎల్‌బీనగర్‌లోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. విద్యార్థులు ఇస్రో ఆకారంలో నిల్చున్నారు. అనంతరం నగరంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కిరణ్‌కుమార్, పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ మహేష్, డీన్ రంజిత్, సీ బ్యాచ్ ఇన్‌చార్జ్ జనార్దన్, నాసా ఇన్‌చార్జ్‌లు విద్యాసాగర్, రజనీకాంత్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మతు చేసిన యువకుడు



కాజీపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాజీపేట పట్టణంలోని డీజిల్ కాలనీ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను స్థానిక యువకుడు సిరాజుద్దీన్ గురువారం పూడ్చివేశాడు. గుంతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులను చూసి చలించిపోయిన సిరాజుద్దీన్.. సొంత ఖర్చుతో సిమెంట్, ఇసుక తెప్పించి రోడ్డుపై మరమ్మతులు చేశాడు. దాంతో అతన్ని స్థానికులు, వాహనదారులు అభినందించారు.

## సంక్షిప్తంగా

**బాటనీ విభాగం బీఓఎస్‌గా ముస్తఫా**




కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని బాటనీ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఆ విభాగం ప్రొఫెసర్ మహ్మద్ ముస్తఫా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు బీఓఎస్‌గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ లలితకుమారి నుంచి ముస్తఫా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

**న్యాయవాది విజయకుమారికి నివాళి**



వరంగల్ లీగల్: ఇటీవల మృతిచెందిన సీనియర్ న్యాయవాది అంకిరెడ్డి విజయకుమారికి జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం నివాళులర్పించారు. జిల్లా కోర్టు నుంచి కాళోజీ సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో న్యాయవాది విజయకుమారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు చిల్లా రాజేంద్రప్రసాద్, పులి సత్యనారాయణ, గంధం శివ, నర్సింగ్‌రావు, సత్యరాజ్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు**



హసన్‌పర్తి: బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. మంత్రుల క్యాంప్ కార్యాలయాల ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. ఈమేరకు గురువారం తెల్లవారుజామున స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, నాయకులు సుమన్, రాజు, మధుతో పాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని, అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

**డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు**

కాజీపేట: కాజీపేట డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విద్యాసాగర్ రావు తీర్పునిచ్చారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ సుజాత కథనం ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 13 మందిని కోర్టులో గురువారం హాజరు పర్చినట్లు తెలిపారు. వారిలో ఎర్రబెల్లి తిరుపతి రావు, బోడ రాజుకు రెండు రోజులపాటు జైలుశిక్ష, మరో 11 మందికి రూ.22,500 జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

**8న కోటి కుంకుమార్చన**

నయీంనగర్: సెప్టెంబర్ 8వ తేదీన 1116 మంది భక్తులతో హనుమకొండ ములుగురోడ్డులోని వాసవిమాత ఆలయంలో కోటి కుంకుమార్చన నిర్వహించనున్నట్లు వాసవిమాత ట్రస్ట్ చైర్మన్ తాటికొండ సత్యనారాయణ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో మహిళలు, పురుషులు, పిల్లలు ఎవరైనా పాల్గొనవచ్చని చెప్పారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అంచూరి శ్రీనివాస్, బోనగిరి రాజన్న, దివ్వెల పూర్ణచందర్, కాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా రాంబాబు**

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారానికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గట్టికొప్పుల రాంబాబు.. పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గురువారం తెలిపారు.

**బీఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షురాలిగా సమ్మక్క**



హసన్‌పర్తి: బీఆర్ఎస్ 66వ డివిజన్ ఉపాధ్యక్షురాలిగా పెద్దమ్మ సమ్మక్క నియమితులయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం ప్రకటించారు.

**దాశరథి.. గొప్ప సాహితీవేత్త**



హన్మకొండ: బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, గొప్ప సాహితీవేత్త దాశరథి రంగాచార్యులు అని బీఆర్ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమకొండ హనుమాన్‌నగర్ -1లో దాశరథి రంగాచార్యులు 95వ జయంతిని గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్ రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, మాదారపు ఉదయ్ కిరణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, చిర్ర శ్రవణ్, రవికిరణ్, వేణుగోపాల్, మహేందర్, కృష్ణ, వంశీ పాల్గొన్నారు.

**సాయిబాబాకు ప్రత్యేక పూజలు**



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని షిర్డీ సాయిబాబాకు పండితులు గురువారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపించారు. గుంటూరు జిల్లాకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని శ్వేతార్కుడితో పాటు 29 దేవతామూర్తులను దర్శించుకుని పూజలు చేశారు. సాయిబాబాకు నూతన పట్టు వస్త్రాలను భక్తులు అందించగా ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నపూర్ణ కేంద్రంలో అన్నదానం చేశారు.

**మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై కుట్రలు సహించం**

గీసుకొండ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై కుట్రలను సహించబోమని గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్‌గౌడ్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో గురువారం జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై హత్యకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గౌడ సంఘం పెద్దలు విలాసాగరం రాజు, తాళ్లపెల్లి నర్సయ్య,మచ్చిక ప్రవీణ్, ప్రణీత్, నోముల నర్సయ్య, ఆరెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

**ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం**

నయీంనగర్: 53వ డివిజన్ లష్కర్ సింగారం బెతెల్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో కార్పొరేటర్ సోదా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి లష్కర్ సింగారం అధ్యక్షుడు ఎర్ర అబ్రహం, దామెర నర్సయ్య, గంగారపు యాదగిరి, తేరాల యుగంధర్, ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాల వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

**ఉచిత కంటి వైద్య శిబిరం**

కాజీపేట: కాజీపేట పట్టణంలోని డాక్టర్ విశ్వనాథ రావు ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ సుస్మిత పాల్గొని 92 మందికి వైద్య పరీక్షలు చేసి, 12 మందికి కంటి శస్త్రచికిత్సలు చేసుకోవాలన్నారు.

**సదస్సును విజయవంతం చేయాలి**

హసన్‌పర్తి: ఈనెల 27వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాషబోయిన రవీందర్ పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు 20శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

**బీఆర్ఎస్.. రైతు పక్షపాతి**

హసన్‌పర్తి: బీఆర్ఎస్ ప్రభుత్వం.. రైతు పక్షపాతి అని కార్పొరేటర్ జక్కుల రజిత అన్నారు. 55వ డివిజన్ కోమటిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ కోమటిపల్లి శాఖ అధ్యక్షుడు నమిండ్ల రవి, నాయకులు పోగుల రమేష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

**డివిజన్ అభివృద్ధికి కృషి**

ఖిలా వరంగల్: డివిజన్ అభివృద్ధే తన ధ్యేయమని 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు అన్నారు. విద్యానగర్ కాలనీలో రూ.2.63 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. డాక్టర్ రమేష్, ముటికే నరేష్, రాజు శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఖిలా వరంగల్: వరంగల్ 33, 34వ డివిజన్లలో రూ.5.43 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులను కార్పొరేటర్లు ముస్కమల్ల అరుణ, దిడ్డి కుమారస్వామితో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం ప్రారంభించారు. 33వ డివిజన్‌కు రూ.2.60 కోట్లు, 34వ డివిజన్‌కు రూ.2.83 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ముస్కమల్ల సుధాకర్, వడ్డె కోటేశ్వర్, భిక్షపతి, రాజు, సురేష్, వినయ్, బత్తుల రమేష్, పగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.


**ఎమ్మెల్యే నరేందర్‌కు సన్మానం**

ఖిలా వరంగల్: రెండవసారి తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ప్రకటించడంపై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యేను గురువారం కలిసి సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాది బండ్ల మూడి నాగచరణ్, కేడల పద్మ, సొసైటీ చైర్మన్ కేడల జనార్దన్, కార్పొరేటర్ గుండు చందన, పూర్ణచందర్, విలాసాగరం భాస్కర్, మండ వెంకన్న, కర్ర కుమార్, పాలకుర్తి సుమన్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ టికెట్‌కు సోల్తి కిరణ్‌గౌడ్ దరఖాస్తు**

కేయూ క్యాంపస్: శాసనసభ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ బాధ్యులు సోల్తి కిరణ్‌గౌడ్ హైదరాబాద్‌లో కాంగ్రెస్‌భవన్‌లో దరఖాస్తు గురువారం చేశారు.

**ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు**



వరంగల్: చంద్రయాన్ -3 విజయవంతం అయిన సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు సీకేఎం కళాశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ రావు, డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, మోహన్, కెప్టెన్ డాక్టర్ సతీష్‌కుమార్, గోపి, సునీల్, శ్రీనివాస్, రమేష్, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

**మైనార్టీ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో..**

న్యూశాయంపేట: చంద్రయాన్ -3 విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలకు మైనార్టీ ఇంటెలెక్చువల్ ఫోరం (ఎంఐఎఫ్) చైర్మన్ డాక్టర్ అనీస్‌సిద్దిఖీ, సభ్యులు అభినందనలు తెలిపారు. అలాగే, హనుమకొండ వడ్డెపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద ఉన్న అన్సారీ అనాథ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను పట్టుకుని సంబురాలు జరుపుకున్నారు.

**ఏకశిల హైస్కూల్‌లో..**

నయీంనగర్: చంద్రయాన్ -3 విజయవంతం అయినందున డబ్బాల్ జంక్షన్ సమీపంలోని ఏకశిల హైస్కూల్‌లో విజయోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.